క్లుప్తంగా

బ్రహ్మోత్సవాలకు శ్రీకారం



పందిరి రాట వేస్తున్న అర్చకులు

నరసన్నపేట: నరసన్నపేటలోని వేంకటేశ్వరాలయంలో ఈ నెల 18 నుంచి 27వ తేదీ వరకూ బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఇందులో భాగంగా ఉత్సవ పనులకు కమిటీ సభ్యులు శ్రీకారం చుట్టారు. శుక్రవారం ఉదయం బ్రహ్మోత్సవాల శుభస్తంభరాట వేశారు. శాస్త్రోక్తంగా కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో అర్చకులు చామర్తి కృష్ణమాచార్యులు, రుత్వికులు జగదీష్‌బాబు, అలయ సిబ్బంది అప్పలాచార్యులు పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని కమిటీ సభ్యులు కోరారు.

ఈవీఎంల అమరికలో అధికారులు



ఈవీఎంలతో బీయూ, సీయూల యంత్రాలను అమరుస్తున్న సిబ్బంది

నరసన్నపేట: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా నరసన్నపేట అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో పార్లమెంటు, ఎమ్మెల్యే స్థానాలకు సజావుగా పోలింగ్ పూర్తి చేసేందుకు అధికారులు చురుగ్గా ఏర్పాట్లు చేస్తున్నా రు. దీంట్లో భాగంగా శుక్రవారం ఈవీఎంల అమరి క పనుల్లో సిబ్బంది నిమగ్నమయ్యారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు సెక్టోరల్ అధికారుల ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని స్ట్రాంగ్ రూముల్లో ఈ ప్రక్రియను నిర్వహించారు. మరో రెండు రోజులు ఈ కార్యక్రమం ఉంటుందని రిటర్నింగ్ అధికారి రామ్మోహనరావు తెలిపారు. సెక్టోరియల్ ఆఫీసర్లకు కేటాయించిన సహాయక సిబ్బందితో ఈవీఎంల అమరిక పనులు చేస్తున్నామన్నారు. 290 పోలింగ్ కేంద్రాలకు అవసరమైన ఈవీఎంలతో బీయూ, సీయూ యంత్రాల కమీషనింగ్ నిర్వహించారు.

సీఎం జగన్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి



మాట్లాడుతున్న కృష్ణచైతన్య

నరసన్నపేట: అన్నివర్గాలకు, ఉద్యోగులకు, పింఛనర్లకు నిబంధనల మేరకు అండగా ఉన్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని పోలాకి జెడ్పీటీసీ సభ్యుడు ధర్మాన కృష్ణ చైతన్య కోరారు. నరసన్నపేట కోవెలవీధిలోని విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో నరసన్నపేట, పోలాకి మండలాలకు చెందిన విశ్రాంత ఉద్యోగుల సమావేశం శుక్రవారం జరిగింది. దీంట్లో వారి విజ్ఞప్తి మేరకు పాల్గొన్న కృష్ణచైతన్య మాట్లాడుతూ.. అందరికీ మేలు చేసిన వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. సమావేశంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఎస్.ప్రభాకరరావు, శిష్టకరణ కార్పొరేషన్ డైరెక్టర్ సదాశివుని కృష్ణ పాల్గొన్నారు.



ఆర్టీసీలో విలీన వెలుగులు

- ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా మార్చిన సీఎం జగన్
- హామీకి కట్టుబడి సంస్థను ప్రభుత్వంలో విలీనం చేసిన వైనం
- 2017 పీఆర్‌సీ ఎరియర్స్, 2020-21 లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ నిధులు విడుదల

డిపో	ఉద్యోగులు
శ్రీకాకుళం-1	359 మంది
శ్రీకాకుళం-2	379 మంది
టెక్కలి	284 మంది
పలాస	337 మంది
డీపీటీవో ఆఫీస్	29 మంది
మొత్తం ఉద్యోగులు	1388 మంది

శ్రీకాకుళం అర్బన్ : ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్న డిమాండ్‌ను గత ప్రభుత్వాలు విస్మరించాయి. ఒక్క సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమే పాదయాత్రలో ఇచ్చిన హామీకి కట్టుబడి సంస్థను ప్రభుత్వంలో విలీనం చేసి జిల్లాలో 1388 మంది ఆర్టీసీ ఉద్యోగుల కుటుంబాల్లో వెలుగులు నింపారు. 2019లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన ఆరు నెలలలోపే దేశంలో ఏ రాష్ట్రంలోనూ చేయని విలీన ప్రక్రియను పూర్తి చేసి ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా మార్చడంతో పాటు జీతభత్యాలు కూడా ప్రతి నెలా ప్రభుత్వ ఉద్యోగులతో పాటు అందిస్తున్నారు. ఆర్టీసీ సంస్థ నష్టాల్లో ఉన్నప్పటికీ ఉద్యోగులకు సకాలంలో జీతాలు చెల్లిస్తున్నారు.

బాబు హయాంలో జీతాలు కట్..

తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నపుడు ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులకు వేతనాలు చాలక అనేక ఇబ్బందులు పడేవారు. చంద్రబాబు హయాంలో సమ్మెలు, పోరాటాలు చేసినా తగిన ఫలితం దక్కలేదు. దీనికితోడు కార్మికులను వేధించి సమ్మె కాలానికి జీతాలను కట్ చేసి ఉక్కుపాదం మోపేది. ఉద్యోగ భద్రత కరువై కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడేవారు. వైఎస్సార్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఆర్టీసీ కార్మికులుగా ఉన్న తాము ప్రభుత్వ ఉద్యోగులుగా మారడంతో సమస్యలకు పరిష్కారం లభించిందని ఉద్యోగులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

టంచన్‌గా జీతాలు..

కరోనా వంటి సమయంలో లాక్‌డౌన్ కారణంగా శ్రీకాకుళం జిల్లాలోని శ్రీకాకుళం 1, శ్రీకాకుళం 2 డిపోలు, టెక్కలి, పలాస తదితర నాలుగు డిపోలలో బస్సులన్నీ రోడ్లపైకి రాక ఆయా డిపోలకే పరిమితమయ్యాయి. అటువంటి పరిస్థితులలో కూడా ఎన్ని అవాంతరాలు ఎదురైనప్పటికీ ఆర్టీసీ ఉద్యోగులకు మాత్రం 1వ తేదీ నాటికే వైఎస్సార్ ప్రభుత్వం టంఛన్‌గా జీతాలు చెల్లించారు. ఇలా జీతాలు చెల్లించడం దేశ చరిత్రలో మొట్టమొదటిసారి అని ఉద్యోగులు పేర్కొంటున్నారు.

ఆర్టీసీ ఉద్యోగులకు లబ్ధి..

ఇటీవలే ఆర్టీసీ ఉద్యోగులకు 2017 పీఆర్‌సీ ఎరియర్స్‌కు సంబంధించి 25 శాతం చొప్పున రెండు విడతలుగా నగదు జమ అయ్యింది. 2020-21 లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్‌కు సంబంధించి నిధులు కూడా విడుదలయ్యాయి. దీంతో ఒక్కో ఆర్టీసీ ఉద్యోగికి కేటగిరీ బట్టి సుమారు రూ.40 వేలు నుంచి రూ.లక్ష వరకూ లబ్ధి చేకూరింది. ఎన్నికల కోడ్ అమల్లో ఉండటం వల్ల ఇప్పట్లో పీఆర్‌సీ ఎరియర్స్, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ అందదని అనుకున్న ఆర్టీసీ ఉద్యోగులకు ఒక్కసారిగా నగదు అందడంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

అభివృద్ధి పథం సంక్షేమ రథం

జగన్‌కు మద్దతివ్వాలి



జలుమూరులో మాట్లాడుతున్న కృష్ణదాస్

జలుమూరు: గత ఐదేళ్లలో అన్నివర్గాల వారికి మేలు చేకూర్చిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రానున్న ఎన్నికల్లో ప్రజలు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని వైఎస్సార్‌సీపీ నరసన్నపేట ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మాన కృష్ణదాస్ కోరారు. టీడీపీ నాయకుడు చంద్రబాబు మరోసారి ప్రజలను మోసం చేసేందుకే కూటమితో జతకట్టి అబద్ధపు హామీలు ఇస్తున్నారని.. వీటిని విజ్ఞులైన ప్రజలు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. మండల కేంద్రం జలుమూరు, కోనసింహాద్రిపేట, ఎస్సీ కాలనీ, బీసీ కాలనీ, హుస్సేనుపురం, బావాజిపేట, తమ్మయ్యపేట, దాలప్పపేట తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించి మాట్లాడారు. గడిచిన ఐదేళ్ల కాలంలో రాష్ట్రంలో పారదర్శకత పాలన సాగిందన్నారు. సచివాలయ, వలంటీర్ల వ్యవస్థతో ఇంటివద్దకే సంక్షేమాన్ని చేరువ చేశామన్నారు. కూటమి నాయకులు ఇస్తున్న అమలు కాని హామీలను నమ్మి మోసపోవద్దని విజ్ఞప్తి చేశారు. ఈ నెల 13వ తేదీన జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా పేరాడ తిలక్‌ను గెలిపించాలని అభ్యర్థించారు. వైఎస్సార్‌సీపీ సీఈసీ సభ్యురాలు ధర్మాన పద్మప్రియ, ధర్మాన రామలింగం నాయుడు, ఎంపీపీ వాన గోపి, మాజీ ఎంపీపీ బగ్గు రామకృష్ణ, అల్లాడ, చల్లవానిపేట పీఏసీఎస్ అధ్యక్షులు ఎం.శ్యామలరావు, రాజప్పలనాయుడు, స్థానిక సర్పంచ్ ఇప్పిలి దుర్గ, ఇప్పిల బాలకృష్ణ, ఎంపీటీసీ సభ్యుడు డోల నాగరత్నం, నాయకులు కోన దామోదరరావు, కోన ఉమా మహేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షుడు కనుసు సీతారాం, వైస్ ఎంపీపీ తంగి మురళీకృష్ణ, సచివాలయ కన్వీనర్ ధర్మాన జగన్, మండల సలహాదారు పైడి విఠలరావు, ప్రధాదాన కార్యదర్శి జీవీ రమణి, సోషల్ మీడియా కన్వీనర్ బొల్ల హేమరాజు, పీఏసీఎస్ అధ్యక్షులు పి.రాజప్పలనాయుడు, పంచాయతీరాజ్ జిల్లా అధ్యక్షులు దామ మన్మథరావు తదితరులు ఉన్నారు.



హుస్సేనుపురంలో మాట్లాడుతున్న ధర్మాన పద్మప్రియ

శుక్రవారం జలుమూరులో నిర్వహించిన ప్రచారంలో పాల్గొన్న మహిళలు



పేటలో పెరిగిన ప్రచార జోష్

- రెట్టింపు ఉత్సాహంలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు
- నాలుగు మండలాల్లో చివరి విడత ప్రచారం
- 7వ తేదీ నుంచి మండలాల వారీగా ద్విచక్ర వాహన ర్యాలీలు
- చతికిల పడిన టీడీపీ ప్రచారం

నరసన్నపేట: విజయమే లక్ష్యంగా నరసన్నపేటలో వైఎస్సార్‌సీపీ ఎన్నికల ప్రచారం ఫుల్ జోష్‌గా సాగుతోంది. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన తరువాత మార్చి 27న ఎమ్మెల్యే, వైఎస్సార్‌కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి ధర్మాన కృష్ణదాస్ ప్రచారం ప్రారంభించారు. రెండు విడతల్లో 4 మండలాల్లో వందకుపైగా పంచాయతీలను చుట్టిముట్టారు. ప్రస్తుతం మూడో విడత ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రతీ గ్రామానికి వెళ్లి ప్రజలను నేరుగా కలిశారు. ఏ గ్రామం వెళ్లినా ప్రజలు దాసన్నకు బ్రహ్మరథం పడుతున్నారు. ప్రచారంలో మహిళలు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొనడం విశేషం. గతానికి భిన్నంగా ఈసారి ప్రచారం సందడిగా జరుగుతుంది. అటు అభ్యర్థి ధర్మాన కృష్ణదాస్, ఇటు ఆయన కుమారులు రామలింగన్నాయుడు, పోలాకి జెడ్పీటీసీ సభ్యుడు కృష్ణ చైతన్య, మరో వైపు వీరి భార్యలు శ్రావణి, గ్రీష్మలు ప్రచారంలో దూసుకుపోతున్నారు. దీంతో పార్టీ శ్రేణులంతా ఉత్సాహంగా ప్రచారంలో పాల్గొంటున్నారు. ప్రచారానికి వెళ్తున్న కృష్ణదాస్ కుటుంబ సభ్యులకు తిలకం దిద్దుతూ.. హారతులు పడుతున్నారు. ప్రారంభం నుంచి శుక్రవారం వరకూ ఎక్కడా జోష్ తగ్గకుండా ప్రచారం సాగుతుంది. మూడో విడత ప్రచారం ఆరో తేదీతో ముగియనుంది. ఏడో తేదీ నుంచి నాలుగు మండలాలతో పాటు నరసన్నపేట పట్టణంలో ద్విచక్ర వాహన ర్యాలీలు చేపట్టనున్నారు. 11న నరసన్నపేట పట్టణంలో ద్విచక్ర వాహన ర్యాలీ జరగనుంది. ఈమేరకు క్యాడర్‌ను సన్నద్ధం చేస్తున్నారు. ప్రధానంగా నాలుగు మండలాల్లో పూర్తిస్థాయిలో క్యాడర్ అంతా ఉత్సాహంగా ప్రచారంలో పాల్గొంటుంది. ఇది పోలింగ్ రోజుకు బాగా ఉపకరిస్తుందని భావిస్తున్నారు. ఏ గ్రామం వెళ్లినా ఆయా గ్రామాల్లో టీడీపీ శ్రేణులు పెద్దెత్తున వైఎస్సార్‌సీపీలో చేరుతున్నారు. సారవకోట మండలంలో గురువారం చిన్నాల లక్ష్మీనారాయణనాయుడు చేరికతో క్యాడర్‌లో మరింత జోష్ పెరిగింది. ఈయన మాజీ ఎంపీపీ చిన్నాల కృష్ణారావునాయుడు కుమారుడు. రెండు రోజులుగా ఎమ్మెల్యేతో పాటు ప్రచారంలో పాల్గొంటున్నారు. ఇదే పరిస్థితుల్లో టీడీపీలో ఓటమి భయం కనిపిస్తుంది. ప్రచారంలో ఎక్కడా జోష్ కనిపించలేదు. సాదాసీదాగా ప్రచారం చేపట్టారు. వైఎస్సార్‌సీపీకి చెందిన కొందరు టీడీపీలో చేరినా వారివెంట ప్రజలు వెళ్లకపోవడంతో ఆ పార్టీ నాయకుల్లో తీవ్ర నిరాశ అలుముకుంది. కృష్ణదాస్ మంచి మెజార్టీతో గెలుపు ఖాయమనే ప్రచారం రెండు రోజులుగా నియోజకవర్గం అంతటా జరుగుతుంది.



సారవకోటలో కృష్ణదాస్‌కు బ్రహ్మరథం పడుతున్న పార్టీ శ్రేణులు

వారివి మాయమాటలు

- ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పండి
- ఎన్నికల ప్రచారంలో వైఎస్సార్‌సీపీ నాయకులు

నందిగాం: ఆచరణకు సాధ్యం కాని హామీలతో మాయ మాటలు చెప్పే వారికి ఈ నెల 13వ తేదీన జరగనున్న ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి, జెడ్పీటీసీ సభ్యురాలు పేరాడ భార్గవి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. మెండ్రాయివలస, సుబ్బమ్మపేట, ఆకులరఘునాధపురం, మద్దిలివానిపేట, పెంటూరు గ్రామాల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల తరఫున శుక్రవారం ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి శ్రీకాకుళం ఎంపీగా పేరాడ తిలక్, టెక్కలి ఎమ్మెల్యేగా దువ్వాడ శ్రీనివాస్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేస్తే మరలా జగన్‌మోహన్‌రెడ్డే ముఖ్యమంత్రి అవుతారని.. పథకాలన్నీ సక్రమంగా అందుతాయని అన్నారు. ప్రచారంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు తమిరె ఫాల్గుణరావు, నాయకులు కురమాన బాలక్రిష్ణారావు, నడుపూరు పాపారావు, అక్కురాడ లోకనాథం, పోలాకి మోహనరావు, పల్ల అప్పారావు, కణితి నారాయణమూర్తి, సర్లాన బైరాగి, బొంగి హనుమంతురావు, నారంనాయుడు, రేగల కూర్మారావు, సైలాడ లావన్న, పెయ్యిల క్రిష్ణారావు, పొందల లక్ష్మణరావు, బోరుభద్ర సోమేశ్వరరావు, తమిరె రాజు, పెంటూరు పంచాయతీ సర్పంచ్ జె.జయరాం ఉన్నారు.



నరసన్నపేట: బెజ్జిలో ఎన్నికల ప్రచారంలో కరపత్రాలు అందిస్తున్న ధర్మాన కృష్ణదాస్



నందిగాం: ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని పెంటూరులో వృద్ధురాలిని కోరుతున్న పేరాడ భార్గవి

సీఎం జగన్‌తోనే సంక్షేమం సాధ్యం



నరసన్నపేట: మాకివలసలో మాట్లాడుతున్న కృష్ణచైతన్య

నరసన్నపేట: అర్హతే ప్రామాణికంగా 58 నెలలు సంక్షేమ పథకాలను అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని.. మరోసారి పథకాలన్నీ అమలు కావలంటే రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని పోలాకి జెడ్పీటీసీ సభ్యుడు ధర్మాన కృష్ణ చైతన్య అన్నారు. మాకివలస, కిల్లాం, రావులవలస గ్రామాల్లో ఉపాధి వేతనదారులతో ఆయన మాట్లాడారు. ఈ నెల 13వ తేదీన జరగనున్న ఎన్నికల్లో నరసన్నపేటలో ఎమ్మెల్యేగా ధర్మాన కృష్ణదాస్‌ను గెలిపిస్తే జగన్ సీఎం అవుతారని వివరించారు. ఇంటి వద్దకే పింఛన్ వస్తుందన్నారు. ఏప్రిల్, మే నెలల్లో పింఛన్లు ఇంటికి రాకపోవడానికి చంద్రబాబు, ఆయన అనుయాయులు ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయడమే కారణమన్నారు. బ్యాంకు ఖాతాల్లో పింఛన్ డబ్బు వేయడం వలన వృద్ధులు బ్యాంకుల చుట్టూ తిరిగి అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. టీడీపీ నాయకులు ఇస్తున్న హామీలను నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు.

మరోసారి అవకాశం ఇవ్వండి: కృష్ణదాస్

సారవకోట: ఈ నెల 13వ తేదీన జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని నరసన్నపేట నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి ధర్మాన కృష్ణదాస్ కోరారు. మండలంలోని పెద్దగుజ్జువాడ, కొమ్ముసరియాపల్లి, బెజ్జి, సవరబెజ్జి, వాండ్రాయి, కూర్మనాధపురం గ్రామాలలో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ఐదేళ్లలో అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను అందరికీ చేరువ చేశామన్నారు. సంక్షేమ పథకాలన్నీ అమలు కావలంటే మరోసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలవాలని కోరారు. పార్టీ నాయకుపు ధర్మాన రామలింగం నాయుడు, పార్టీ మండల అధ్యక్షుడు వరుదు వంశీకృష్ణ, వరుదు దేవీప్రసాద్, చిన్నాల లక్ష్మీనారాయణ నాయుడు, పీఏసీఎస్ చైర్మన్ గెల్లంకి వెంకటరావు, సర్పంచ్‌లు బాబూరావు, సాధు సతీష్, షణ్ముఖరావు, నాయకులు పోలాకి కేశవరావు, చంద్రరావు, బుడ్డు కేశవరావు, కోన భీమారావు, గొర్లె డిల్లీరావు, సురవరపు రమేష్, పోలాకి రాము, రావాడ శ్రీనివాసరావు, వెలమల సింహాచలం ఉన్నారు.

చంద్రబాబువి బూటకపు హామీలు



కోటబొమ్మాళి: రామయ్యపేటలో ప్రచారం చేస్తున్న నాయకులు

కోటబొమ్మాళి: చంద్రబాబు బూటకపు హామీలను నమ్మవద్దని వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గత ఐదేళ్లలో మంచిచేసిన ప్రభుత్వానికి మద్దతుపలకాలని కోరారు. ఈ నెల 13న జరగనున్న ఎన్నికల్లో శ్రీకాకుళం ఎంపీగా పేరాడ తిలక్, టెక్కలి ఎమ్మెల్యేగా దువ్వాడ శ్రీనివాస్‌లను ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. జెడ్పీటీసీ సభ్యుడు దుబ్బ వెంకటరమణారావు, పార్టీ మండల కన్వీనర్ నూక సత్యరాజు, పార్టీ మండల నాయకులు అన్నెపు రామారావు, రోణంకి మల్లేశ్వరరావు తదితరులు కన్నేవలస, రామయ్యపేట గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేశారు. కురుడు సర్పంచ్ కోతి చిన్నారావు, ఎంపీటీసీ సభ్యుడు చుక్క లోకేష్, నాయకులు కాల్ల గణపతి, పూజారి సత్యం ఉన్నారు.

వైఎస్సార్‌సీపీ శ్రేణుల విస్తృత ప్రచారం



టెక్కలి: శ్యామసుందర కాలనీలో ప్రచారం చేస్తున్న నాయకులు

టెక్కలి: ఫ్యాన్ గుర్తుకే ఓటు వెయ్యాలని కోరుతూ వైఎస్సార్‌సీపీ నాయకులు శుక్రవారం టెక్కలి మేజర్ పంచాయతీలో విస్తృతంగా ప్రచారం చేశారు. శంభానవీధి, బాపారెడ్డి కాలనీ, శ్యామసుందర్‌కాలనీ, కచేరీవీధి, అలెగ్జాండర్ వీధిలో ప్రచారం నిర్వహించారు. ఈ ఎన్నికల్లో బ్యాలెట్ నమూనాలో నాలుగో నంబర్ సీరియల్‌లో ఉన్న ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్, రెండవ నంబర్ సీరియల్‌లో ఉన్న ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్‌కు ఓటు వేసేందుకు ఫ్యాన్ గుర్తుపై బటన్ నొక్కాలని విజ్ఞప్తి చేశారు. ప్రచారంలో పార్టీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు చింతాడ మంజు, మేజర్ పంచాయతీ సర్పంచ్ జి.సుజాత, ఎంపీటీసీ సభ్యులు కె.పార్వతి, పి.హేమలత, నాయకులు పి.చంటి, ఎన్.సాబతో, ఎన్.శంకర్, డి.పోలయ్య, అనంతయ్య, ఎన్.సోమేశ్వరరావు, ఎన్.గణపతిరావు, వి.అశోక్, జీవన్, బి.రాజేష్, యు.శంకర్, ఎన్.కృష్ణారావు, హెచ్.లక్ష్మణ్, జి.శ్యామలరావు, బి.కార్తీక్ ఉన్నారు.

ప్రచార పర్వం

సంక్షేమానికి ఓటేయండి



పోలాకి: బెలమరపాలవలసలో ప్రచారం చేస్తున్న శ్రావణి

పోలాకి: నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమం చూసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు ఓటువేసి గెలిపించాలని పార్టీ మహిళా విభాగం నాయకురాలు ధర్మాన శ్రావణి అన్నారు. బెలమరపాలవలస సచివాలయం పరిధిలోని చిన్నకోడూరు, బెలమర, కిల్లిబుచ్చెన్నపేట, పాలవలస గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. డీసీసీబీ చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, మండల పరిషత్ సలహాదారు ముద్దాడ భైరాగినాయుడు, ఏఎంసీ చైర్మన్ దుంపల భాస్కరరావు, వైస్ ఎంపీపీలు కోట అప్పారావు, కలగదండు తాతారావు, స్థానిక సర్పంచ్, ఎంపీటీసీ సభ్యులు చింతు ప్రమీళ, కైబాడ సుజాత ఉన్నారు.



నందిగాం: మొండ్రాయివలస ప్రచారంలో జెడ్పీటీసీ సభ్యురాలు భార్గవి, ఎంపీపీ శ్రీరామమూర్తి

అర్హులందరికీ గృహయోగం

- నరసన్నపేట మండలంలో 2,562 ఇళ్లు మంజూరు
- రూ. 29.70 కోట్లు బిల్లులు చెల్లింపులు

నరసన్నపేట: నవరత్నాల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు నరసన్నపేట మండలంలో అర్హత గల ప్రతిఒక్కరికీ పక్కా ఇళ్లు మంజూరు చేసింది. మండలంలో 2,562 ఇళ్లు మంజూరు అయ్యాయి. వీటిలో 1385 గృహ నిర్మాణాలు పూర్తయ్యాయి. లబ్ధిదారులకు రూ. 29.70 కోట్లు బిల్లుల రూపంలో ప్రభుత్వం చెల్లించింది. దీంట్లో నగదు రూపంలో రూ. 26.98 కోట్లు, మెటీరియల్ రూపంలో రూ.2.97 కోట్లు చెల్లించింది. అలాగే మండలంలో జగనన్న లేఅవుట్లలో 1409 ఇళ్లు మంజూరు కాగా 499 ఇళ్లు పూర్తి అయ్యాయి. సొంత స్థలాల్లో 1153 ఇళ్లు మంజూరు కాగా 886 పూర్తయ్యాయి. మండలంలో ఇంత పెద్ద ఎత్తున పక్కా ఇళ్లు మంజూరు చేయడంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అలాగే జగనన్న లేఅవుట్లలో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇచ్చింది. ఇప్పటికే పలు చోట్ల విద్యుత్ సౌకర్యం కల్పించింది.



జమ్ము పంచాయతీ గడ్డెయ్యపేట లేఅవుట్లో నిర్మాణంలో ఉన్న ఇళ్లు



లుకలాంలో స్కూల్ వద్ద లేఅవుట్‌లో నిర్మిస్తున్న ఇళ్లు

క్లుప్తంగా

'నవధాన్యాల సాగుతో ప్రయోజనం'



నవ ధాన్యాల సాగు విధానం వివరిస్తున్న అధికారులు

కంచిలి: సేంద్రీయ పద్ధతుల్లో నవధాన్యాలు సాగు చేయడం వలన రైతులకు మంచి ప్రయోజనాలు కలుగుతున్నాయని సేంద్రీయ వ్యవసాయ విధానం ఎస్‌ఎఫ్‌ఏ శివాజీ అన్నారు. మండలంలోని అంపురం గ్రామంలో రైతుల సమక్షంలో నవధాన్యాలు కిట్స్ తయారు చేసే విధానాన్ని ప్రయోగాత్మకంగా శుక్రవారం చూపించారు. కొబ్బరి తోటలకు 6 కేజీల విత్తనాలు చొప్పున 100 మందికి సరిపోయేవిధంగా తయారు చేశారు. 28 రకాల విత్తనాల ధాన్యాలు, పప్పు దినుసులు, నూనె గింజలు, కూరగాయలు, సుగంధ ద్రవ్యాలు, తీగజాతి, పచ్చిరొట్ట విత్తనాలు కిట్స్ తయారు చేసి రైతులకు ఇవ్వడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఎంటీ సూర్యనారాయణ, మండల ప్రతినిధి టి.శివానందం, తులసయ్య, కామరాజు, చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

'స్ట్రాంగ్‌రూమ్‌కు ఈవీఎంల తరలింపు'

కాశీబుగ్గ: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉన్న గోదాముల నుంచి ఈవీఎంలను స్ట్రాంగ్ రూమ్‌కు తరలించారు. వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థుల సమక్షంలో, సాయుధ పోలీసుల వలయం మధ్య తరలించిన ప్రక్రియను ఎన్నికల అధికారి, ఆర్‌డీవో భరత్‌నాయక్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎన్నికలకు అన్నీ ఏర్పాట్లు పూర్తయ్యాయని అన్నారు. అభ్యర్థులు ఈవీఎంలను పరిశీలించడానికి వేదిక ఏర్పాటు చేశామన్నారు. దీనిపై ఎటువంటి అభ్యంతరాలున్నా తమకు తెలియజేయాలని కోరారు. అంతకుముందు పోస్టల్ బ్యాలెట్ పత్రాలను సిద్ధం చేశారు. తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్‌లో పోస్టల్ బ్యాలెట్లు సిద్ధం చేశామని అన్నారు.

మత్స్యకార భరోసాపై క్షేత్ర పరిశీలన



స్పెషల్ డ్రైవ్ చేపడుతున్న జేడీ శ్రీనివాసరావు

కవిటి: రాష్ట్ర ప్రభుత్వం వేట నిషేధ కాలానికి మత్స్యకారుల సంక్షేమాన్ని ఉద్దేశించి అందించే మత్స్యకార భరోసా పథకం పారదర్శకంగా కొనసాగేలా పటిష్టమైన చర్యలు చేపట్టినట్టు జేడీ పి.శ్రీనివాసరావు తెలియజేశారు. స్థానిక మత్స్యశాఖ సిబ్బందితో కలిసి మండలంలోని కపాసుకుద్ది, ఇద్దివానిపాలెం, చిన్నకర్రివానిపాలెం గ్రామాల్లో మత్స్యకార భరోసాకు కొత్తగా దరఖాస్తు చేసుకునేందుకు నిర్వహించిన డ్రైవ్‌ను పరిశీలించారు. ఇందుకు సంబంధించి సచివాలయాల్లో ఉన్న మత్స్యశాఖ సహాయకులకు తమ వివరాలు, ఆధారాలతో దరఖాస్తును అందిస్తే వాటిపై తనిఖీచేసి అర్హులకు ఈ పథకం పొందేందుకు అర్హత కల్పించనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో మత్స్యశాఖ అధికారి కె.రవికుమార్, సహాయకులు పి.కృష్ణారావు, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

మూలిపాడు గ్రామంలో ప్రచారం



కరపత్రాలు చూపుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

కాశీబుగ్గ: మందస మండలం మూలిపాడు గ్రామంలో శుక్రవారం రాత్రి ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. మూలిపాడు సర్పంచ్ గుసిరి వెంకటరావు అధ్యక్షతన ఇంటింటా ప్రచారం చేపట్టారు. డాక్టర్ సీదిరి అప్పలరాజును గెలిపించాలని కోరుతూ కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు పిట్ట భీమారావు, దట్టి కోదండరావు, సన్నశెట్టి పురుషోత్తం, పిట్ట జయరాం, తెలుకల జగన్నాథరావు, తెలుకల దుంబురు, గౌరిహర మహంతి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీని ఆదరించాలి



ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్

సోంపేట: రాష్ట్రంలో రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వై ఎస్సార్‌సీపీని ఆదరించాలని ఎంపీపీ డాక్టర్ నిమ్మ న దాస్ కోరారు. పట్టణంలోని మొగిలి కొత్తూరులో ఎన్నికల ప్రచారాన్ని శుక్రవారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి గత ఐదేళ్లలో జరిగిన సంక్షేమం, అభివృద్ధిని వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ నగిరి ప్రభావతి, ఎంపీటీసీ బి.ధర్మారాజు, పార్టీ నాయకులు సిర్మా, తోట ఢిల్లీ, తంగుడు సురేష్, మంగి బుజ్జి, మామిడిపల్లి ధర్మారావు, నిరంజన్, పొడుగు ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీలో విలీన వెలుగులు



- ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా మార్చిన సీఎం జగన్
- హామీకి కట్టుబడి సంస్థను ప్రభుత్వంలో విలీనం చేసిన వైనం
- 2017 పీఆర్‌సీ ఎరియర్స్, 2020–21 లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ నిధులు విడుదల

డిపో	ఉద్యోగులు
శ్రీకాకుళం–1	359 మంది
శ్రీకాకుళం–2	379 మంది
టెక్కలి	284 మంది
పలాస	337 మంది
డీపీటీవో ఆఫీస్	29 మంది
మొత్తం ఉద్యోగులు	1388 మంది

శ్రీకాకుళం అర్బన్ : ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్న డిమాండ్‌ను గత ప్రభుత్వాలు విస్మరించాయి. ఒక్క సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమే పాదయాత్రలో ఇచ్చిన హామీకి కట్టుబడి సంస్థను ప్రభుత్వంలో విలీనం చేసి జిల్లాలో 1388 మంది ఆర్టీసీ ఉద్యోగుల కుటుంబాల్లో వెలుగులు నింపారు. 2019లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన ఆరు నెలలలోపే దేశంలో ఏ రాష్ట్రంలోనూ చేయని విలీన ప్రక్రియను పూర్తి చేసి ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా మార్చడంతో పాటు జీతభత్యాలు కూడా ప్రతి నెలా ప్రభుత్వ ఉద్యోగులతో పాటు అందిస్తున్నారు. ఆర్టీసీ సంస్థ నష్టాల్లో ఉన్నప్పటికీ ఉద్యోగులకు సకాలంలో జీతాలు చెల్లిస్తున్నారు.

టంచన్‌గా జీతాలు..

కరోనా వంటి సమయంలో లాక్‌డౌన్ కారణంగా శ్రీకాకుళం జిల్లాలోని శ్రీకాకుళం 1, శ్రీకాకుళం 2 డిపోలు, టెక్కలి, పలాస తదితర నాలుగు డిపోలలో బస్సులన్నీ రోడ్లపైకి రాక ఆయా డిపోలకే పరిమితమయ్యాయి. అటువంటి పరిస్థితులలో కూడా ఎన్ని అవాంతరాలు ఎదురైనప్పటికీ ఆర్టీసీ ఉద్యోగులకు మాత్రం 1వ తేదీ నాటికే వైఎస్సార్ ప్రభుత్వం టంఛన్‌గా జీతాలు చెల్లించారు. ఇలా జీతాలు చెల్లించడం దేశ చరిత్రలో మొట్టమొదటిసారి అని ఉద్యోగులు పేర్కొంటున్నారు.

బాబు హయాంలో జీతాలు కట్..

తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నపుడు ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులకు వేతనాలు చాలక అనేక ఇబ్బందులు పడేవారు. చంద్రబాబు హయాంలో సమ్మెలు, పోరాటాలు చేసినా తగిన ఫలితం దక్కలేదు. దీనికితోడు కార్మికులను వేధించి సమ్మె కాలానికి జీతాలను కట్ చేసి ఉక్కుపాదం మోపేది. ఉద్యోగ భద్రత కరువై కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడేవారు. వైఎస్సార్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఆర్టీసీ కార్మికులుగా ఉన్న తాము ప్రభుత్వ ఉద్యోగులుగా మారడంతో సమస్యలకు పరిష్కారం లభించిందని ఉద్యోగులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

ఆర్టీసీ ఉద్యోగులకు లబ్ధి..

ఇటీవలే ఆర్టీసీ ఉద్యోగులకు 2017 పీఆర్‌సీ ఎరియర్స్‌కు సంబంధించి 25 శాతం చొప్పున రెండు విడతలుగా నగదు జమ అయ్యింది. 2020–21 లీవ్‌ఎన్ క్యాష్ క్యాష్‌మెంట్‌కు సంబంధించి నిధులు కూడా విడుదలయ్యాయి. దీంతో ఒక్కో ఆర్టీసీ ఉద్యోగికి కేటగిరీ బట్టి సుమారు రూ.40 వేలు నుంచి రూ.లక్ష వరకూ లబ్ధి చేకూరింది. ఎన్నికల కోడ్ అమల్లో ఉండటం వల్ల ఇప్పట్లో పీఆర్‌సీ ఎరియర్స్, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ అందదని అనుకున్న ఆర్టీసీ ఉద్యోగులకు ఒక్కసారిగా నగదు అందడంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

వైఎస్సార్‌సీపీకి మద్దతు తెలుపుతూ తీర్మానం

పలాస: మండలంలోని మేజరు పంచాయతీ అయినటువంటి బ్రాహ్మణతర్లా గ్రామ నడిమి వీధి ప్రజలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలుపుతూ శుక్రవారం ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈ మేరకు పలాస పీఏసీఎస్ అధ్యక్షుడు పైల చిట్టిబాబు ఆధ్వర్యంలో సమావేశమై మంత్రి అప్పలరాజు గ్రామంలో చేసిన అభివృద్ధి పనులు, ఇంటింటికీ అందిన సంక్షేమ ఫలాలు మళ్లీ ఇలాగే అందాలంటే అధికారంలోకి వైఎస్సార్‌సీపీ రావాల్సిన అవసరం ఉందన్నారు. అందువలన ఆ పార్టీకి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని తీర్మానం చేస్తూ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. సమావేశంలో మాజీ ఎంపీటీసీ దంతం వైకుంఠరావు, కర్ర గంగాధరరావు, పొట్నూరు తారక రామారావు, సీమ బాలరాజు, పడాల కాళిదాసు, వెంకటేశ్వర్లు, పడాల హరి తదితరులు పాల్గొన్నారు.



తీర్మానం చేస్తున్న నడిమి వీధి ప్రజలు

పలాస విద్యార్థులు ఎంపిక

కాశీబుగ్గ: దేశవ్యాప్తంగా నిర్వహించే సత్యసాయి హయ్యర్ సెకండరీ స్కూల్ ప్రవేశ పరీక్షలో పలాస శ్రీసత్యసాయి విద్యావిహార్ రామకృష్ణాపురానికి చెందిన ఇద్దరు విద్యార్థులు ఎంపికయ్యారు. 10వ తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులతో ఉత్తీర్ణులైన అనంతపురం ప్రశాంతి నిలయంలో ఇంటర్మీడియట్‌లో ఉచితంగా చదువుకునేందుకు ప్రవేశ పరీక్ష రాసిన కె.సత్యసాయినందు, డి.నితీష్‌లు ఎంపికయ్యారు. విద్యార్థులను సత్యసాయి ట్రస్ట్ చైర్మన్ మల్లా రామేశ్వరరావు, ప్రిన్సిపాల్ ప్రీతీ చౌదరి అభినందించారు.

సంక్షేమ సారథికి పట్టంకడదాం



కవిటి: జగతిలో ప్రచారం నిర్వహిస్తున్న పిరియా విజయ తదితరులు

- వైఎస్సార్‌సీపీ ఇచ్ఛాపురం అభ్యర్థి విజయ
- పలు గ్రామాల్లో ముమ్మరంగా ప్రచారం

కవిటి: రాష్ట్రంలో నవరత్నాల పథకాలతో అభివృద్ధి, సంక్షేమాన్ని పరుగులు పెట్టించిన సంక్షేమ సారథి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మరోసారి పట్టం కడదామని వైఎస్సార్‌సీపీ ఇచ్ఛాపురం నియోజకవర్గ అభ్యర్థి పిరియా విజయ అన్నారు. మండలంలోని జగతి సచివాలయం పరిధిలో ఎమ్మెల్సీ నర్తు రామారావు, మాజీ ఎమ్మెల్యేలు పిరియా సాయిరాజ్, నరేష్‌కుమార్ అగర్వాలా(లల్లూ)తో కలిసి ఎన్నికల ప్రచారాన్ని శుక్రవారం నిర్వహించారు. రెండోసారి సీఎంగా జగనన్నను గెలిపించుకోవాలంటే ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా పేరాడ తిలక్‌ను ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ కడియాల ప్రకాష్, జేసీఎస్ కన్వీనర్ జల్లు యుగంధర్, యూత్ కన్వీనర్ కడియాల ప్రకాష్, వైస్ ఎంపీపీ పి.నేతాజీ, సర్పంచ్ పూడి వరప్రసాద్, సర్పంచ్‌లు బి.శ్రీరాంప్రసాద్, బద్రి ప్రకాష్, ఎం.లచ్చయ్య, ఎస్పీ నారాయణస్వామి, ఏఎంసీ బాధ్యులు బాబూరావు, నీలయ్య, బి.శోభన్‌బాబు, మండల ఎంపీటీసీలు పిరియా కృష్ణారావు, దుద్ది సతీష్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్ పాలనలో గ్రామ స్వరాజ్యం

ఇచ్ఛాపురం రూరల్: రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలనలో గ్రామ స్వరాజ్యం వచ్చిందని పిరియా విజయ అన్నారు. మండలంలోని అరకభద్రలో ఎన్నికల ప్రచారం శుక్రవారం నిర్వహించారు. ఇచ్ఛాపురం నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేసేందుకు ప్రతీ ఒక్కరూ తమ అమూల్యమైన ఓటును ఫ్యాన్ గుర్తుపై వేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నరేష్‌కుమార్ అగర్వాలా(లల్లూ), సీడాప్ చైర్మన్ సాడి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి, ఎంపీపీ బోర పుష్ప, జెడ్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు సాడి కాంచన, రంగాల కృష్ణారెడ్డి, మంగి హేమావతి, మాజీ ఎంపీపీ కారంగి మోహనరావు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు దక్కత నూకయ్యరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఆశి పురుషోత్తమరెడ్డి, సర్పంచ్ కారంగి త్రినాథ్‌రెడ్డి, కొల్లి ఈశ్వరరావు, గానాల చిరంజీవి, పటాన శ్రీనివాసరావు, కొంతాల కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం: అభివృద్ధే ధ్యేయంగా పాలన సాగిస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఇచ్ఛాపురం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పిరియా విజయ, ఎమ్మెల్సీ నర్తు రామారావు అన్నారు. మున్సిపాలిటీ పరిధి 12, 13, 14 వార్డులతో పాటు బెల్లుపడ గ్రామంలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సీడాప్ చైర్మన్ సాడి శ్యామ్ ప్రసాద్‌రెడ్డి, రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేష్, పరిశీలకులు చింతాడ రవికుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, వైస్ చైర్‌పర్సన్ ఉలాల భారతి దివ్య, లాబాల స్వర్ణముఖి, పీఏసీఎస్ అధ్యక్షుడు నర్తు నరేంద్రయాదవ్, ప్రకాశ్‌రావు, ఢిల్లీ, ఆదిలక్ష్మి, చల్ల సుగుణ పాల్గొన్నారు.

మందసలో సీదిరి ప్రచారం నేడు

కాశీబుగ్గ: పలాస నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి, మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు శనివారం మందస మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు ఆయన క్యాంపు కార్యాలయం నుంచి శుక్రవారం ప్రకటన విడుదల చేశారు. ఉదయం 9 గంటలకు కొత్తపల్లి పంచాయతీ, 10 గంటలకు మూలిపాడు, 11 గంటలకు సొండిపూడి, మధ్యాహ్నం 12 గంటలకు సిద్దిగాం, 3 గంటలకు హొన్నాలి, సాయంత్రం 4 గంటలకు బెల్లుపుటియా, 6 గంటలకు సిరిపురం, 7 గంటలకు పొత్తంగి పంచాయతీల్లో ప్రచారం చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు.

'విజయానికి కృషి చేయాలి'



సమావేశంలో మాట్లాడుతున్న పిరియా సాయిరాజ్

సోంపేట: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో విజయానికి వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు శక్తివంచన లేకుండా కృషి చేయాలని వైఎస్సార్‌సీపీ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ అన్నారు. సోంపేట మేజర్ పంచాయతీలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్‌తో కలిసి సమావేశం శుక్రవారం నిర్వహించారు. ప్రచారంలో వేగం పెంచి, ఫ్యాన్ గుర్తుపై ఓటర్లకు అవగాహన కల్పించాలని సూచించారు. రానున్న పది రోజుల్లో ప్రతి నిమిషాన్ని ఉపయోగించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు సూరాడ పాపారావు, కోట్నీ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఈదుపురంలో ప్రచారం



ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

ఇచ్ఛాపురం రూరల్: రాష్ట్ర ప్రజలకు మేలు చేస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని క్రైస్తవ సోదరులు అన్నారు. ఈ మేరకు ఈదుపురం కంద్ర వార్డులో ఎన్నికల ప్రచారం శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో హంగిర్, యాంగిచ్, కరుణ, పాల్, రేణు, జానకి, హరో, సోమేశ్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీకి ఓటు అడిగే హక్కు లేదు



వజ్రపుకొత్తూరు: కొత్తపేటలో ఓటర్లను ఉద్దేశించి మాట్లాడుతున్న మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు

- మంత్రి సీదిరి అప్పలరాజు
- పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం

వజ్రపుకొత్తూరు: అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్ర ప్రజలను మోసం చేసిన టీడీపీకి ఓటు అడిగే హక్కు లేదని మంత్రి, వైఎస్సార్‌సీపీ పలాస నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. మండలంలోని సుంకర జగన్నాథపురం, కొత్తపేట, ఉద్దానం రామకృష్ణాపురం, పాతటెక్కలి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దశాబ్దాలు పాటు ఉద్దాన ప్రాంతాన్ని పాలించిన గౌతు కుటుంబం ఈ ప్రాంత ప్రజలకు ఎటువంటి మేలు చేసిందని ప్రశ్నించారు. ఓట్లు అడిగేందుకు వచ్చే టీడీపీ నేతలను నిలదీయాలని కోరారు. అంతకుముందు మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజుకు స్థానికులు హారతులు పట్టారు. సుంకర జగన్నాథపురం గ్రామ పార్టీ అధ్యక్షురాలు గంగెట్ల గున్నమ్మ, కొత్తపేట సర్పంచ్ అంబటి శ్రీను, యూఆర్‌కేపురం సర్పంచ్ చింత హేమారావు, అమలపాడు సర్పంచ్ దున్న రత్నం బాలరాజు ఆత్మీయ స్వాగతం పలికారు.



వజ్రపుకొత్తూరు: యూఆర్‌కేపురంలో డాన్సులు చేస్తున్న కార్యకర్తలు



ఉద్దానం రామకృష్ణాపురంలో...

అభివృద్ధిలో ముందంజ

అభివృద్ధిలో రాష్ట్రంలోనే పలాస నియోజకవర్గం ముందంజలో ఉందని మంత్రి అప్పలరాజు అన్నారు. కిడ్నీ ఆస్పత్రి నిర్మాణం, ఇంటింటికీ మినరల్ వాటర్ సరఫరా తలమానికంగా నిలిచాయన్నారు. పూండి–బెండిగేటు రహదారి పనులు ప్రారంభించామని, రూ.3.20 కోట్లతో పనులు జరుగుతున్నాని తెలిపారు. ఎన్నికలలోపు రహదారి పూర్తవుతుందన్నారు. ఇలా అన్ని మండలాల్లో అభివృద్ధి పనులు చేపట్టామని తెలియజేశారు. అనునిత్యం మంచి చేసిన ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా పేరాడ తిలక్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు పాలిన శ్రీనివాసరావు, పలాస నియోజకవర్గ సీనియర్ నాయకుడు హనుమంతు వెంకటరావు దొర, ఎంపీపీ ఉప్పరపల్లి ఉదయ్‌కుమార్, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు దున్న వీరస్వామి, వంక రాజు, క్లస్టర్ ఇన్‌చార్జులు దున్న బాలరాజు, బీసీ సెల్ కన్వీనర్ మరడ భాస్కరరావు, కర్ని శ్రీను, చింత రంగారావు, కారాడ గిరి, దున్న ఢిల్లీరావు, కె.మురళి, అట్టాడ గోవిందరావు, రాపాక చిన్నారావు, కె.గోపి తదితరులు పాల్గొన్నారు.

జోరుగా శ్రీదేవి ప్రచారం

కాశీబుగ్గ: మందస మండలంలోని బుడారిసింగి, చీపి, హొన్నాలి పంచాయతీల్లో వైఎస్సార్‌సీపీ పలాస నియోజకవర్గ అభ్యర్థి సీదిరి అప్పలరాజు సతీమణి సీదిరి శ్రీదేవి శుక్రవారం జోరుగా ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి గత ఐదేళ్లలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని తెలియజేశారు. ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి ఎమ్మెల్యేగా అప్పలరాజును, ఎంపీగా తిలక్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.



వృద్ధులతో కలిసి నడుస్తున్న సీదిరి శ్రీదేవి

'వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలి'



టీడీపీ కార్యకర్తలను వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానిస్తున్న నాయకులు

పలాస: ప్రజలకు మేలు చేస్తున్న వైఎస్సార్‌సీపీ పలాస ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు, ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆ పార్టీ పలాస మండల కమిటీ అధ్యక్షుడు పైల చిట్టిబాబు కోరారు. మండలంలోని అమలకుడియా పంచాయతీలో ఇంటింటా ఎన్నికల ప్రచారం శుక్రవారం నిర్వహించారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. మళ్లీ అధికారంలోకి వస్తే ఏమి చేస్తామనే విషయాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా పూర్ణభద్ర గ్రామంలో టీడీపీకి చెందిన ధర్మారావు, శంకరరావు వైఎస్సార్‌సీపీలో చేరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి ఉంగ సాయికృష్ణ, బత్తిన హేమేశ్వరరావు, దంతం వైకుంఠరావు, కొర్ల మురళీకృష్ణ, పొట్నూరు తారక రామారావు, నాగరాజు, మురళీకృష్ణ, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

గుడ్ మార్నింగ్ మామిడిపల్లి

సోంపేట: మండలంలోని మామిడిపల్లి గ్రామంలో గుడ్ మార్నింగ్ కార్యక్రమాన్ని ఇచ్ఛాపురం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి పిరియా విజయ శుక్రవారం నిర్వహించారు. గురువారం రాత్రి పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించి, అనంతరం గ్రామంలో గుడ్ మార్నింగ్ కార్యక్రమం చేపట్టారు. టీ షాపులు, దుకాణాలు వద్ద ప్రజలతో మమేకమయ్యారు. అనంతరం పార్టీ నాయకులతో కలిసి టీ తాగారు. కార్యక్రమంలో మామిడిపల్లి సర్పంచ్ పాతిన శేషగిరి, పలువురు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



మామిడిపల్లిలో టీ తాగుతున్న విజయ

'వైఎస్సార్‌సీపీ హయాంలో అన్ని వర్గాలకు సంక్షేమం'



దోలగోవిందపురంలో ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

కంచిలి: రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ హయాంలో అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అందాయని ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు ఇప్పిలి లోలాక్షిలు అన్నారు. మండలంలోని దోలగోవిందపురం, భైరిపురం పంచాయతీల పరిధిలో సార్వత్రిక ఎన్నికల ప్రచారాన్ని శుక్రవారం నిర్వహించారు. దీనిలో భాగంగా ఇంటింటికీ వెళ్లి గత ఐదేళ్ల ప్రభుత్వ పాలనను, వైఎస్సార్‌సీపీ నూతన మ్యానిఫెస్టో అంశాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు హృషికేష్ పాత్రో, ఎంపీటీసీ సభ్యురాలు గన్ని లక్ష్మీభాయి, నేతలు ఇండుగు సీతారాం, గన్ని వైకుంఠరావు, మండల పార్టీ అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు, మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు లడ్డుకేశవపాత్రో, దుర్గాసి ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

బూర్జపాడులో పల్లెనిద్ర

ఇచ్ఛాపురం రూరల్: మండలంలోని బూర్జపాడు గ్రామంలో ఇచ్ఛాపురం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పిరియా విజయ శుక్రవారం రాత్రి పల్లెనిద్ర చేశారు. ఈ సందర్భంగా ఆమె స్థానిక రచ్చబండ వద్ద గ్రామస్తులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ పంచాయతీల అభివృద్ధిపై దృష్టి సారించిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా ఇంటి వద్దకే ప్రభుత్వ పథకాలను తీసుకువచ్చారన్నారు. ఇప్పుడు జరగబోయే ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి మద్దతు పలకాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్, ఎంపీపీ బోర పుష్ప, జెడ్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మ, సర్పంచ్‌లు బుడ్డ ముఖలింగం, గుజ్జు ఢిల్లీరావు, వైస్ ఎంపీపీ దున్న గురుమూర్తి, గ్రామపెద్ద దున్న ఆనంద్, శివంగి మోహనరావు, బుడ్డ కల్యాణ్, కీలు ఉమాశంకర్, దున్న ఢిల్లీరావు, శివంగి డొంబురు, దునకన తిరుపతి, దున్న దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



రచ్చబండపై గ్రామస్తులతో మాట్లాడుతున్న పిరియా విజయ



పల్లెనిద్ర చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి విజయ